**కథ**

# ముద్దులాట

కె.బి.కృష్ణ

ప్రేమ అప్పుడే తలకు నీళ్ళు పోసుకుందేమో, చందమామకు మబ్బులు కమ్ముకున్నట్లు ముఖం నిండా జుట్టు వడుతుంటే, ఆ జుట్టును వక్కకు తోసుకుంటూ వుంటే అలా వక్కకు తోసుకున్నప్పుడల్లా మబ్బుచాటు నుంచి చందమామ బయటపడినట్లుగా, ఆమె ముఖం మెర్క్యురీ లైటులా వెలిగిపోతుంది. ఆమెను వెన్నెల దేవత అనవచ్చు. అంత అందంగా వుందామె.

కాలింగ్‌బెల్ మోగింది. తలుపు తీసింది.

ఎదురుగా రామం. అతని పక్కనే హుందాగా డ్రస్ చేసుకున్న నడివయసు వ్యక్తి.

"ప్రేమా నీకు చెప్పానే మా మేనేజింగ్ డైరెక్టర్ గారు. సరదాగా నీతో స్పెండ్ చేస్తానన్నారు. కాస్సేపు ఆయన్ను ఎంగేజ్ చెయ్యి" అని రామం అంటూ వుండగానే, సదరు యమ్.డి.గారి చూపులు ప్రేమ శరీరమంతటా గుచ్చుకుపోతున్నాయి. ప్రేమకు వళ్లంతా కితకితలు పెట్టినట్లుగా వుంది.

"రండి" అంటూ బెడ్‌రూమ్‌కి దారి తీసింది ప్రేమ.

"ప్రేమా బై" అంటూ రామం ప్రేమను చూస్తూ కళ్ళు చికిలిస్తూ నవ్వుతూ వెళ్ళిపోయాడు.


అసలే చలికాలం. పుష్యమాసం. వెన్నెల వెలుగులో మంచు విస్తరించుకుంటుంది. తలంటు పోసుకొని, గులాబీ చీరలో, అదేరంగులో వున్న స్త్రీ ఆమె పక్కన సూటులో వున్న పురుషుడు, వారి మనసుల్లో శృంగార భావాలు యాంత్రికంగా కలిగే సన్నివేశం. క్షణంలో -

లోపలకు వెళ్ళి ప్రేమ, ఒక టీపాయ్ తీసుకంటూ ప్రేమ గదిలో ప్రవేశించింది. ఆమె ఇప్పుడు తెల్లని సీత్రూ నైటీలో వుంది. టీపాయ్ మీద మందు సీసాలు, బిస్లరీ సోడాలు, క్యాజో, చికెన్, ఫిష్, ప్రాన్స్, కబాబ్స్ ఎన్నో పేర్లు వున్నాయి.

"ఏం తీసుకుంటారు?" అంది కళ్ళతో కైపుల జల్లు కురిపిస్తూ.

స్వర్గానికి వెళ్ళినపుడు ఏం తీసుకుంటారని దేవతలు అడగరు.

"దేవతలు ఏవి ఇస్తే అవి మనుషులు తీసుకోవాల్సిందే" అన్నాడు యమ్.డి.




"సరసంలే. పేరు తెలుసుకోవచ్చా?"

"గోపాల్ - పాల్ అను చాలు"

"ఇదిగో తీసుకోండి" అంటూ చిన్న కూజాలాంటి కట్ గ్లాస్‌తో మందు ఇచ్చింది ప్రేమ. దేవత సురను అందిస్తున్నట్లుగా, మత్తుగా ప్రేమను చూస్తూ ఆమె అంద చందాలతో పాటుగా పాత గ్లాసు అందుకుని గటగటా తాగేశాడు.

"మందు స్పీడ్‌గా తాగేస్తే నష్టం స్వామీ. ప్రేమ వద్దా మీకు?"

"కావాలి. ప్రేమను తనివి తీరా ఆస్వాదించాలి ఈరోజు" అంటూ ప్రేమకు అతి దగ్గరగా జరగబోయాడు పాల్.

"మనం సరదాగా చిన్న గేమ్ ఆడుకుందామా. తరువాతే సరదాలు. సరేనా?"

"సరే" అన్నాడు. అనక ఛస్తాడా? లేకపోతే సరసాలు లేవు కదా.

"మీ జేబులో ఎంత డబ్బు వుంది?"

"ఎందుకు?"

"మనం ఆడబోయే గేమ్‌కి సరిపడా డబ్బులు వునానయో లేవోనని..."

"వున్నాయ్. ప్రొసీడ్" అన్నాడు గోపాల్.

"అయితే గేమ్ కండిషన్స్ చెప్తాను. నా ముఖంతో మొదలుపెట్టి, మీరు ముచ్చటపడి ముద్దుపెట్టిన చోటల్లా ఐదువందల రూపాయలు ఇవ్వాలి. అంటే ఒక ముద్దు ఖరీదు ఐదువందల రూపాయలన్నమాట. ఎన్ని ముద్దులైతే అన్ని ఐదు వందలు. ఒకవేళ మీదగ్గర డబ్బులై పోయాయనుకోండి. ఇంతే సంగతులు. తరువాత విశేషాలేమీ వుండవు. మీరు వెళ్ళిపోవడమే"

ఇది విని పాల్ ఆలోచనలో పడ్డాడు. కొంచెం కొంచెం మత్తు ఎక్కుతున్న షాక్ తిన్నట్లు అయింది. కొంచం మత్తు దిగిందేమో కూడా.

"సర్లే" అంటూ మరో రెండు పెగ్గులు లాగించేశాడు.

"కొంచెం కంట్రోల్‌లో వుంటే సరి. ముద్దులు పెట్టకుండా వుండలేడా ఏమిటి?" అనుకున్నాడు పాల్.

ప్రేమ పరుపుమీద రెండు బాలీసులు వేసుకుని, వయ్యారంగా పడుకుంది. ముఖంనిండా ముంగురులు విస్తరించుకుని మరింత అందంగా వుంది ప్రేమ.

"ప్రేమా...ఈ చందమామలాంటి ముఖానికి జుట్టు అడ్డయితే ఎలాగ తప్పించు" అంటూ జుట్టు పక్కకు తొలగించి నుదురు ముద్దుపెట్టుకున్నాడు.

"ఒకటి" అంది ప్రేమ.

"ప్రేమా...నీకంట్లో నలుసై వుండి



వుంటే నేను ఎప్పుడూ నీకళ్ళలోనే వుండే వాడిని కదా" అంటూ రెండు కళ్ళూ ముద్దు పెట్టుకున్నాడు.

"రెండు, మూడు" అంది ప్రేమ.

"ఈ ముఖానికి ముక్కే అందం. నీ ముక్కుకు రవ్వల ముక్కుపుడక తెస్తాను" అంటూ ముక్కును చుంబించాడు.

"నాలుగు" అంది ప్రేమ.

ఇలాగ బుగ్గలు, పెదవులు, గెడ్డం, గుండ్రని భుజాలు, వాటికిందకు రాకుండానే

"ఇరవై" లెక్క పెట్టింది ప్రేమ.

"ప్రేమా ఆగు" అన్నాడు పాల్.

"ఏం డబ్బులైపోయాయా?"

"అవును. ఇవ్వాళ పదివేలు ఆదాయం పోయింది"

"అయితే వెళ్ళిపోండి. మనగేమ్ కండిషన్స్ ప్రకారం మీరు మళ్ళీ డబ్బుతో రండి" అంది ప్రేమ గోముగా.

ఒక్కసారి కొండమీద నుండి కిందకు తోసినట్టుగా పాల్‌కి అప్పటిదాకా ఎక్కిన కైపు దెబ్బకి దిగిపోయింది.

మిగిలిన నగం బాటిల్ నీళ్ళు కలపకుండా తాగేశాడు ఒక్కసారి.

"ప్రేమా రేపు డబ్బుతో వస్తాను. నీ అణువణువూ ముద్దులు పెట్టి ఎంత కావాలంటే అంత డబ్బు పడేస్తాను. కానీ ముద్దు రేటు తగ్గించాలి సుమా" అంటూ బెడ్ మీద వాలిపోయాడు పాల్.

బెల్ మోగింది.

తలుపు తీసింది ప్రేమ. ఎదురుగా రామం.

"వెధవాయ్ అయిపోయాడా?" అన్నాడు నవ్వుతూ రామం.

"ఎక్కడా ముద్దుల గేమ్‌లో గురువు గారి జేబు ఖాళీ అయిపోయింది. జేబు ఖాళీ అవగానే మత్తు దిగిపోయింది. అంతే. నీళ్ళు లేకుండా మందు తాగేసి అవుటైపోయాడు" అంది ప్రేమ నవ్వుతూ.

"బాగా కుదిరింది రోగం. ఒక్క సంతకం పెట్టినందుకు మందు, అమ్మాయి, పదివేలు అడిగాడు. అందుకే నీ దగ్గరకు తీసుకువచ్చాను. నేను చెప్పినట్టుగా బాగారోగం కుదిర్చావ్" అని రామం అంటూ వుంటే ఇద్దరూ నవ్వుకున్నారు.

"ప్రేమా..ముద్దు అంత ఖరీదైతే ఎలాగోయ్" అంటూ మంచంమీద అడ్డంగా పడుకుని దొర్లుతున్నాడు పాల్. ✪



## డబ్బుకోసం మళ్ళీ పెళ్ళి

హీరోకో మస్తుమోటో జపనీస్ అమ్మాయి. ఒసాకా నుంచి విద్యకోసం ఇండియా వచ్చింది. 1994లో ఖజురహో చూడాలని వచ్చి, ప్రేమలో పడింది. అశోక్ సోని ఓ ట్రావెల్ ఏజెన్సీలో అసిస్టెంట్‌గా పనిచేస్తున్నాడు. ఇద్దరూ పెళ్ళిచేసుకుందామనుకున్నారు. తమ ఊళ్ళో చాలామంది డబ్బుకోసం విదేశీ అమ్మాయిలను పెళ్ళి చేసుకున్నారని, తాను అలాకాదని, నిజంగా ప్రేమించే హీరోకోను పెళ్ళిచేసుకున్నాని అశోక్ చెబుతున్నాడు.

అయితే అంతవరకు ఫర్వాలేదు. కాని తనకు అప్పటికే పెళ్ళయిందని ఇద్దరు పిల్లలన్న విషయం దాచిపెట్టాడు. హిరోకో దగ్గర డబ్బు పుష్కలంగా ఉంది. ఆ డబ్బుతో ఖజురహో శివార్లలో ఓ ఫామ్‌హౌస్ కట్టారు. వాళ్ళిద్దరూ అక్కడే ఉంటున్నారు. అశోక్ కుటుంబంలో ఒకరు తప్ప మిగతా అందరూ హిరోకే అంటే ప్రాణాధికంగా ఉంటారు. ఆమె డబ్బు మూలంగా వారందరికి ఆమె అంటే ఎక్కడలేని ప్రేమాభిమానాలు పొంగుకొచ్చాయి. అంతకు ముందు పూట గడవని వాళ్ళు, ఇప్పుడు ఆమె పుణ్యమా అని రెండు పూటలా తింటూ, దర్జాగా బతుకుతున్నారు.

అశోక్ మొదటి భార్య మాత్రం బిక్కు బిక్కుమంటూ అత్తవారింట ఓ మూల ఉండేది. అశోక్, హిరోకోను పెళ్ళాడినప్పటి అతని కుటుంబ సభ్యులంతా పెద్దకోడల్ని వేధించడం మొదలు పెట్టారు. అశోక్ మొదటి భార్య మిథిలేష్, ఆమె ఇద్దరు పిల్లలు దిక్కులేని స్థితిలో దిగులుగా బతుకీడుస్తుండే వారు కుటుంబ సభ్యులు అనుక్షణం వారిని హీనంగాచూసి దుర్భాషలాడి బాధిస్తుండేవారు.

ఈ బాధలు తట్టుకోలేక ముప్పై యేళ్ళ మిథిలేష్ ఆ మధ్య మరణించింది. అశోక్ కుటుంబ సభ్యులు ఈ విషయం ఎవరికీ తెలియకుండా శవాన్ని ఖననం చేశారు. కొన్ని రోజుల తర్వాత విషయం తెలుసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. నెలరోజులలో పోలీసులు అశోక్‌ను, అతని తల్లిని ముగ్గురు సోదరులను, వారి భార్యలను అరెస్ట్ చేశారు. వీరందరి కారణంగానే మిథిలేష్ మరణించిందని తేల్చారు. ఎలా చనిపోయిందన్న విషయంలో ఇంకా పరిశోధన చేస్తున్నారు. "అని ఖజురహో పోలీస్ స్టేషన్ స్టేషన్ ఆఫీసర్ ప్రఫుల్ల కుమార్ శ్రీవాస్తవ చెప్పారు."

మిథిలేష్ మరణానికి, అత్తవారి కుటుంబ సభ్యులతో పాటు హీరోయిన్ కూడా కారణమని పోలీసులు ఆరోపించారు. మిగతా కుటుంబ సభ్యులందరిని అరెస్ట్ చేసిన పోలీసులు హిరోకోను అరెస్ట్‌చేయలేదు. ఆమె గర్భిణి కావడం వల్ల ఆమె అరెస్ట్‌ను వాయిదా వేశారు. ఇప్పుడు ఆమెకి ఒక బిడ్డ.

విదేశీయుల్ని పెళ్ళి చేసుకోవడం వల్ల బోలెడు డబ్బు వస్తుందన్న గ్రామస్తులెవరికీ ఇది పెద్ద తప్పుగా కనబడడం లేదు. ఈ ఊరి యువకులు దాదాపు పాతిక మంది విదేశీ యువతుల్ని పెళ్ళి చేసుకుని అక్కడే ఉంటున్నారు. ఖజురహో శిల్పాలను చూసిన ప్రేరణతో కామోద్దీపనతో కొందరు విదేశీ యువతులు స్థానిక రైతులను రిక్షా డ్రైవర్లను కూడా ప్రలోభపరచి పెళ్ళి చేసుకున్న సందర్భాలున్నట్టు చెబుతున్నారు. Ⓜ